నవతెలంగాణ
ఆదిలాబాద్
1
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

మహిళలు ఉన్నతంగా ఎదగాలి : ఎంపీపీ

నవతెలంగాణ- ఉట్నూర్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి ఉన్నతంగా ఎదగాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. నాబార్డు సంస్థ సహకారంతో మండలంలోని ఘన్‌పూర్, లక్షెటిపేట, రాంనగర్ గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పించేందుకు పలు రకాల శిక్షణ కార్యక్రమాలను ఎంపీపీ, ఘన్‌పూర్ సర్పంచ్ పంద్ర లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎఫ్ సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



ఉద్యోగులు భద్రత పాటించాలి

- బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం గుప్తా

నవతెలంగాణ-కాసిపేట

సింగరేణి ఉద్యోగులు భద్రత పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం గుప్తా సూచించారు. సోమవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై ఉద్యోగులకు నా రక్షణ నా బాధ్యత, నా కుటుంబ భద్రత అంశంపై రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్టీ జీఎం గుప్తా మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధులకు వచ్చే ముందు సరిపడా నిద్ర ఉండాలని, మత్తు పదార్థాలు సేవించరాదని, సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. గని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ రామదాసు, ఎస్ఎంటీసీ ఇంఛార్జ్ విజయ్ కుమార్, మేనేజర్ అల్లావుద్దీన్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ బైరి శంకర్, తదితర అధికారులు, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటించే వరకూ ఉద్యమం

- ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ అలీ
- జిల్లా కేంద్రంలో రాస్తారోకో



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రంలో 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ అలీ హెచ్చరించారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో మెగా డీఎస్సీ వేస్తామని ప్రకటించిందని, దానికి అనుగుణంగా ఉపాధ్యాయ శిక్షణార్థులు ఎప్పటి నుండో కోచింగ్ తీసుకుంటున్నారని అన్నారు. 2017 తర్వాత ఐదు సంవత్సరాలకు ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించగా అది కూడా అరకొర పోస్టులతో ప్రకటించడం దారుణమన్నారు. వెంటనే డీఎస్సీ ప్రకటన నిలిపేసి 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలన్నారు. ప్రస్తుతం పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతుందని, అందులో ఏర్పడిన ఖాళీలను కూడా డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకునే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేషరావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి దీపక్, మండల అధ్యక్షుడు చరణ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు మారుతి, షేక్, ఉపేందర్, నితిన్, ప్రదీప్, రవి, కిరణ్, హరీష్, జీవన్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో బీజేపీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-ఉట్నూర్

బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, బీజేపీ నియోజకవర్గ నాయకుడు రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ మండల టౌన్ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు రాథోడ్ రమేష్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ప్రధాన వీధులు గుండా బైక్ ర్యాలీ సాగింది. అనంతరం మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ బీజేపీకి మంచి రోజులు వస్తున్నాయన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు యువత ముందుకు రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మండల అధ్యక్షులు కొలిపాక రాజశేఖర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ విమల, ఆడే ధన్‌లాల్, మెస్రం భాగ్యలక్ష్మి, కొమ్ము రాంచందర్, లింగాగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొడ్డు కిరణ్ పాల్గొన్నారు.

దోమతెరల పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం కాగజ్‌నగర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమ తెరలను పంపిణీ చేశారు. స్థానిక కాపువాడలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు సంభవించే అవకాశమున్నందున విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు 240 మంది విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ బుద్దె స్వామి, కానిస్టేబుళ్లు కిరణ్‌కుమార్, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ గిరిజన మత్స్య శాఖ ఎన్నికలు

నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో వెంకటాపూర్ గిరిజన మత్స్య శాఖ ఎన్నికలను నిర్వహించారు. గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలో భాగంగా ఎన్నికల అధికారి ఏవీఆర్ ప్రసాద్‌రావు అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆడె శంకర్, ఉపాధ్యక్షుడిగా వల్క రవి, కార్యదర్శిగా మెస్రం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా ఆడె కృష్ణ, వెడ్మ కాంతారావు, కుర్సింగ ఇస్రు, కొడప భీంరావు, వల్క శంకర్, పెంద్రం గోపాల్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించారు. అనంతరం సన్మానించారు.



గురువులూ..! మీకు వందనం..!!

- సమాజానికి మార్గం చూపే వ్యక్తి ఉపాధ్యాయుడు
- నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ఆది యుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ. పితృదేవో భవ. ఆచార్య దేవోభవ అన్నారు. అటువంటి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కథనం..



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది. అటువంటి వృత్తికి వన్నె తెచ్చేలా వ్యవహరించడంతో పాటు దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ. గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించింది. ప్రతి యేటా సెప్టెంబర్ 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించింది.

ప్రపంచానికి దశాదిశ చూపేవాడు గురువు

చిన్ననాటి నుండి ఊహ తెలిసిన వరకు పిల్లలు తల్లిదండ్రులను అనుకరిస్తారు. అనంతరం పాఠశాల వెళ్లే వయసులో వారి హీరో ఉపాధ్యాయుడే అవుతాడు. చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు భవిష్యత్తు కనుల ముందు కనిపించేలా వారిని తీర్చిదిద్దుతాడు. విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించిన నాడు గురువు సంతోషంతో ఉప్పొంగి పోతాడు. అలా విద్యార్థుల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ ప్రపంచానికి దశ దిశ చూపుతాడు.

ఉత్తములకు పురస్కారాలు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ వృత్తిలో పనిచేస్తు విద్యార్థుల సంక్షేమంతో పాటు సమాజ మార్పు కోరుకునే వారిని ఎంపిక చేసి ఉత్తములుగా పురస్కారాలు అందజేస్తారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి జిల్లాలో దాదాపు 40 మందికి పైగా ఉత్తములుగా ఎంపికైనట్లు తెలిసింది.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : అశోక్, జిల్లా విద్యాధికారి



ఉపాధ్యాయులు తమ వృత్తిలో ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలి. అప్పుడే ఉపాధ్యాయ వృత్తికి చేసే పనికి సార్థకత లభిస్తుంది. జిల్లాలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాం. జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

భావి పౌరులను తీర్చిదిద్దే అవకాశం రావడం అదృష్టం : రాజశేఖర్, ఉపాధ్యాయుడు



2003 ద్వారా ఎంపికై 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నాను. చిన్ననాటి నుండి ఉపాధ్యాయులను చూసి వారిని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగం సాధించాను. భావి పౌరులను తీర్చిదిద్దే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటివరకు దానికి విరుద్ధంగా ఎప్పుడూ వ్యవహరించలేదు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా.

రెండు దఫాల చెల్లింపులతో కార్మికులకు ఆర్థిక నష్టం

- ఎస్‌కేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు



నవతెలంగాణ-నస్పూర్

11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ డబ్బులు రెండు దఫాలుగా చెల్లించడం ద్వారా కార్మికులకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు ఇన్కమ్ టాక్స్ 19శాతం, పిఎఫ్ 30 శాతం కోత విధించడంతో 51శాతం మాత్రమే కార్మికులకు యాజమాన్యం చెల్లిస్తుందని, దీన్ని రెండు దఫాలుగా చెల్లించడం ద్వారా ఆర్థిక నష్టంతో పాటు, కార్మికుల అవసరాలకు ఉపయోగపడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బాకీ పడ్డ బకాయిలను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం బాకీలను చెల్లించడం ద్వారా కార్మికులకు ఏరియర్స్ డబ్బులు ఒకే దఫాలో చెల్లించవచ్చని తెలిపారు. అలాగే సింగరేణిలో లాభాల వాటాను కూడా ప్రకటించిన యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులు చెల్లించకుండా తాత్సారం చేయటానికి ప్రధాన కారణం రాజకీయ లబ్ధి తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. సింగరేణికి బకాయి పడ్డ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి చెల్లించి ఉంటే సింగరేణిపై అదనంగా వెయ్యి కోట్ల బ్యాంకు వడ్డీల భారం పడి ఉండేది కాదని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం బకాయిలను వసూలు చేయడంలో విఫలమైందని, ఉత్పత్తిపై పెట్టే శ్రద్ధ బకాయిలు వసూళ్లపై ఒక్క శాతం పెట్టిన కంపెనీకి ఈ ఆర్థిక సంక్షోభ పరిస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, గోదారి భాగ్యరాజు, మీడివెల్లి శంకర్, కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, సాయిల శ్రీనివాస్, ఆవునూరు మహేష్, శ్రీధర్, గుండేటి అజయ్, వెరుక సదానందం, తోడే సుధాకర్ పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్క చేయక..

ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షలు కొనసాగింపు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ వారం రోజులుగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సోమవారం వర్షంలో కూడా గొడుగులు పట్టుకొని నిరసన తెలిపారు. కలెక్టర్ బోర్కడే హేమంత్, జిల్లా విద్యాధికారి అశోక్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి తమ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలన్నారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు ఎంతగానో కృషి చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు టిపిఆర్టియు జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌తో పాటు పలువురు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి తుకారాం, కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి పవన్, నాయకులు సందీప్, వెంకటేష్, తులసీరామ్, తిరుమల, మమత పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మద్దతు



కాగజ్‌నగర్ : టీఎస్‌యూటీఎఫ్ నాయకులకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

కాగజ్‌నగర్ : పాఠశాల విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి డిమాండ్ చేశారు. సోమవారం నుండి జిల్లా కేంద్రంలో వారు చేపడుతున్న రిలే దీక్షా శిబిరాన్ని ఆమె సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి దీక్షలకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగులు కూడా ఈ దీక్షలలో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ విద్యారంగంలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నా, వారికి సమాన పనికి సమాన వేతనం లభించడం లేదని అన్నారు. సమాన వేతనం చెల్లిస్తూ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు సబిత, లలిత, స్వప్న, శోభ, సరస్వతి, లక్ష్మణ్, సంపత్ పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ మద్దతు

రామకృష్ణాపూర్ : మంచిర్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో సర్వ శిక్షా ఉద్యోగులు చేపట్టిన దీక్షకు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖలో ఏళ్ల తరబడి సర్వశిక్షా ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలందిస్తుంటే పాలకులు వారిపై కక్ష కట్టారని మండిపడ్డారు. చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతుంటే ప్రభుత్వం పర్మినెంట్ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా వేతనం పెంచి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు జంగపెల్లి రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్లపెల్లి చంద్రశేఖర్, మేడి రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఒంటెత్తు పోకడలు నచ్చకనే బీఆర్ఎస్‌కు రాజీనామా

- జెడ్పీటీసీతో సహా 500 మంది కాంగ్రెస్‌లో చేరికకు నిర్ణయం



నవతెలంగాణ - హాజీపూర్

ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆయన కొడుకు విజిత్‌రావు ఒంటెత్తు పోకడలు, అనాలోచిత అభివృద్ధి నిరోధక నిర్ణయాలతో తాము బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని జెడ్పీటీసీ పుస్కూరి శిల్ప తెలిపారు. నియోజకవర్గానికి చెందిన నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే నైతిక విలువలు లేని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యమకారులను, మేధావి వర్గాలను అణచివేసే చర్యలు చేపడుతున్నారని కలత చెంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నామని తెలిపారు. అణచివేత, అరాచక నిర్ణయాలకు మనోవేదన చెంది 500 మంది కార్యకర్తలతో సహా నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరనున్న. ముఖ్య నాయకుల్లో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మాజీ జెడ్పీటీసీ రాచకొండ ఆశాలత బుజ్జన్న, మాజీ ఎంపీటీసీ బొడ్డు శైలజ శంకర్, వేంపల్లి మాజీ సర్పంచ్ గోనె సంజయ్ కుమార్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దొమ్మటి సత్తయ్య, ప్రముఖ న్యాయవాది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరిపురం రాజేశం, ఉపసర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరావు జితేందర్‌రావు, సీనియర్ నాయకులు బొడ్డు తిరుపతి, సింగతి మురళి, సాగే సుమనోహన్, బెల్లంకొండ మురళి, చిలువేరు నాగేశ్వర్‌రావు, చెల్ల రమేష్ ఉన్నారు.

జిల్లాకు గిరిజన యూనివర్శిటీ మంజూరు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాకు గిరిజన యూనివర్శిటీ మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులు అత్యధికంగా ఉన్న ఈ జిల్లాలో విద్యారంగం పూర్తిగా వెనుకబడి ఉందని, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేస్తే ఈ జిల్లా విద్యార్థులకు మేలు జరిగే అవకాశముందని అన్నారు. వసతిగృహాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించడం లేదని అన్నారు. కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రంతో పాటు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బాలుర ఎస్సీ, ఎస్టీ మేనేజ్‌మెంట్ హాస్టళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్‌కె జాఫర్ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్‌కె జాఫర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాఫర్, భీమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని బలోపేతం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, సహాయ కార్యదర్శులు డి నవీన్, ఎస్ సాయికృష్ణ, డి ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాంచందర్, నితీష్ పాల్గొన్నారు.

రేపు తిర్యాణిలో బాలుర వాలీబాల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం తిర్యాణిలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అండర్ 17, అండర్ 14 బాలుర వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పాఠశాలల క్రీడల ప్రధాన కార్యదర్శి సాంబశివరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల బాలురు పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు ప్రధానోపాధ్యాయులు మడావి శేఖు 8297711480, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ 9346623235ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో డివైఎస్ఓ, స్వీప్ నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సోమవారం ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఈవీఎం, వీవీప్యాట్ వినియోగంపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభూతిని కలిగించారు.



ప్రిన్సిపల్ డాక్టర్ జలగం అనిత మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి విద్యార్థి ఓటు నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరి చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో యూత్ కోఆర్డినేటర్ మసూద్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సొనాల మండల ఏర్పాటు తుది జీఓ విడుదల

నవతెలంగాణ-బోథ్

హైదరాబాద్ సచివాలయంలో సోమవారం సొనాల మండల ఏర్పాటు తుది జీఓ నెం.134/2023ను శ్రీరామ్ సింగ్ జాయింట్ సెక్రటరీ రెవెన్యూ చేతుల మీదుగా సచివాలయంలో జారీ అయిందని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు.



అలాగే సొనాల మండల నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సొనాల మండలంలో పుట్టినందుకు సొంత ఊరి రుణం తీర్చుకున్నందుకు గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అభివృద్ధిలో కూడా మీ అందరి సహకారం ఉండాలని కోరారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

సత్యనారాయణ వ్రతంతో..



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ మాధవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ సమగ్రశిక్షలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. సమ్మెలో భాగంగా సోమవారం శ్రావణ సోమవారం పురస్కరించుకుని సత్యనారాయణ వ్రతం చేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పండితుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. తమను క్రమబద్ధీకరించేలా సీఎంకు సానుకూల ఆలోచనలు కలిగేలా చూడాలని సత్యనారాయణ స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. మినిమం టైం పేస్కేల్ కల్పించాలని కోరారు. పది లక్షల జీవితబీమా, ఆరోగ్యబీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. ఓ వైపు ప్రభుత్వం వివిధశాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తుంటే విద్యార్హతలు, అనుభవం ఉన్న సమగ్రశిక్షలోని ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు. తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను నెరవేర్చేవరకూ తమ పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు

ప్రభుత్వాలపై తిరగబడాలి : కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాసరెడ్డి..

శ్రమదోపిడీకి గురిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై తిరగబడాలని, హక్కులు సాధించుకునేవరకూ తమ పోరాటాలను కొనసాగించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా శిబిరాలను ఆయన సందర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు, వృత్తిదారులు చేపట్టిన దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, రెండో ఏఎన్ఎంలు, ఎన్‌హెచ్ఎంలు, స్వర్ణకారుల దీక్షా శిబిరాలకు వెళ్లి తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఉద్యోగులు, కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లు నెరవేర్చకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆరోపించారు.

ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు..

సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా గత 15 సంవత్సరాల నుంచి విద్యాశాఖలో వివిధ విభాగాలలో తక్కువ వేతనంతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. కలెక్టరేట్ ఎదుట శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా చేపట్టిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం లో ఆమె పాల్గొని మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఆమె వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-బోథ్

మండలంలోని కౌట(బి) పాఠశాలను సోమవారం అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. ఈ నెలఖారులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. పనులు జరుగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి జే.నారాయణ, ఎంపీడీఓ సుశీల్‌రెడ్డి, ఎంపీఓ జీవన్‌రెడ్డి, ఏఈ అఖిలేష్, డీఆర్పి శ్రీపాద్, సర్పంచ్ కొంకటి గంగాధర్ రాధిక, ఉపసర్పంచ్ రవీందర్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-తాంసి

మీ బిడ్డగా వస్తున్న ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తానని బోథ్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం హస్నాపూర్, పొన్నారి గ్రామాల్లో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి పాటు మండల నాయకులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాలకు ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ జాదవ్‌ను గ్రామస్తులు డప్పు చప్పులతో మంగళ హారతులతో స్వాగతం పలికారు. మొదటగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి గ్రామాల్లో ఉన్న మందిరాల్లో, సవారిబంగ్లాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి, మహిళలను, గ్రామస్తులను పలకరించి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిడ్డగా బోథ్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జ్యోతీనర్సింగ్, అశోక్, ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, సొసైటీ చెర్మెన్ విలాస్‌రెడ్డి, భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, వైస్ ఎంపీపీ లస్మన్న, రేఖారఘు, కన్వీనర్లు అరుణ్, నాగయ్య మండలాల నాయకులు క్రిష్ణ, గోవర్ధన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, తిరుమల్‌గౌడ్, చందర్‌రెడ్డి, రమణ, గోవర్ధన్ యాదవ్, సదానందం, మహేందర్, కృష్ణారెడ్డి, వివిధ మండలాల, గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలు తగ్గించి ఉపాధి అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-తాంసి

పెరిగిన ధరలు తగ్గించి, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సోమవారం భీంపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ అశన్న మండల బాధ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలతో సామాన్య మధ్యతరగతి ప్రజలు దినదిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ ఎన్నికల్లో వాగ్దానం చేసి గెలిచిన తర్వాత ఆ హామీని విస్మరించిందని, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో 100 లక్షల కోట్ల అప్పు చేసి ప్రజలపై ఆర్థిక భారం మోపిందని అన్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు నిరుద్యోగ భృతి అటకెక్కిందని తెలియజేశారు. పేపర్ల లీకేజీతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ ఇండ్లు దళితులకు మూడు ఎకరాల భూమి లాంటి హామీలు తుంగలో తొక్కారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రభుత్వ రంగంలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేసి, నిధులు విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు స్వామి, షేక్ అహ్మద్ ఉన్నారు.

సారంగాపూర్ మండల విద్యార్థినికి ఎంబీబీఎస్‌లో సీటు



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన విద్యార్థిని ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. గ్రామంలోని బాశెట్టి లావణ్య ప్రత్యగాత్మ దంపతుల పెద్ద కుమార్తె బాశెట్టి సాయిప్రసన్న 2023-24 విద్యా సంవత్సరానికి నీట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ వైద్యవిద్య కోర్సులో సీటు పొందింది. రాష్ట్రస్థాయిలో జనరల్ విభాగంలో 3,435 ర్యాంకు, బీసీ విభాగంలో 568 ర్యాంకును కైవసం చేసుకుంది. చిన్నప్పటి నుంచి చదువుల్లో రాణిస్తున్న సాయి ప్రసన్న 1 నుంచి పదో తరగతి వరకు నిర్మల్ జిల్లాకేంద్రంలోని జేవీఎస్ఆర్, గౌతమ్ స్కూల్, ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలల్లో విద్యనభ్యసించింది. ఇంటర్ హైదరాబాద్‌లోని శ్రీగాయత్రి కళాశాలలో చదివింది. తల్లి లావణ్య గృహిణి కాగా, తండ్రి ప్రత్యగాత్మ వ్యవసాయశాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తన బాబాయి ప్రమోద్‌రాం మార్గనిర్దేశనం, అమ్మానాన్నల ప్రోత్సాహం వల్లనే వైద్యవిద్యలో సీటు పొందినట్లు విద్యార్థిని తెలిపింది. కుటుంబ సభ్యులు, బంధువులు పలువురు సాయిప్రసన్నను అభినందించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

- తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత అన్నారు. సోమవారం ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని అన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని అన్నారు. రిటైర్‌మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని అన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలన్నారు. నిబంధనల ప్రకారం ఎస్ఎస్సీ అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. సీనియారిటీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలని, ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఐసీడీఎస్‌కు సంబంధం లేని పనులను చేయించకూడదన్నారు. మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలని అన్నారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని, పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1500లు, హెల్పర్లకు రూ.750లు, మినీ వర్కర్లకు రూ.1250లు రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్‌తో సహా చెల్లించాలని అన్నారు. 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌చార్జ్ అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలని అన్నారు. దీనికి సరిపడా బడ్జెట్ వెంటనే రిలీజ్ చేయాలని అన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కార కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామని అన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-బోథ్

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సీడీపీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్‌లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 11న సమ్మె చేస్తామని నోటీసులు అందజేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు ఉన్నారనీ వారి కృషిని గుర్తించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు అందించి, బీమా సదుపాయం కల్పించాలని, పెన్షన్ సదుపాయాలు కల్పించాలని 28 డిమాండ్లతో ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్లను సెప్టెంబర్ 11 లోగా పరిష్కరించలేని యెడల సమ్మెబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఏఐటీయూసీ నాయకురాలు, చారుశిలా, వనిత, రాణి, సంగీత, లక్ష్మి దుర్గ, హేమలత, రాధా పాల్గొన్నారు.

ఘనంగా టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ సంద అశోక్ జన్మదిన వేడుకలను స్థానిక సెంట్రల్ గార్డెన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు, పూలమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ ముఖ్యఅతిథిగా హాజరై సంద అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ ప్రతినిధులు తిరుమల్‌రెడ్డి, గోపి, చంద్రశేఖర్, రాజేశ్వర్, చంద్రమోహన్, సుజాత, రాధ, నారాయణ, మాణిక్, గంగాధర్, సునీల్, ఓం ప్రసాద్, అదిలాబాద్ తాలూకా అధ్యక్షులు మహేందర్, రూరల్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు అసురీ ప్రవీణ్, దత్తు, గెజిటెడ్ యూనియన్ బాధ్యులు శివకుమార్, వార్డెన్ జిల్లా అధ్యక్షులు నర్సింలు, సబ్ రిజిస్ట్రార్ అశోక్, రిమ్స్ ఉద్యోగులు, వివిధ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం సమ్మెకు దిగారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు అమలు కాకుండా తక్కువ వేతనాలు పొందుతున్న కేడర్లలో అర్బన్ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది, బస్తీ దవఖానాలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, సపోర్టింగ్ స్టాఫ్, ఏఎన్ఎంలు, డ్రైవర్లు, ఆయుష్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ వారందరూ తక్కువ వేతనాలు పొందుతున్నారని అన్నారు. వీరందరికీ వారి క్యాడర్ ప్రకారం వైద్య, ఆరోగ్య శాఖలోని పర్మినెంట్ ఉద్యోగుల బేసిక్ అలవెన్సులు నిర్ణయించాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ఉందన్నారు. 2023 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎహెచ్ఎం పారామెడికల్ ఉద్యోగులంతా సమ్మె చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఎన్‌హెచ్ఎంలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. జీఓ అమలు కాని కేడర్లకు కూడా బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏ కలిపి గ్రాస్ శాలరీ నిర్ణయించాలని అన్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఐఆర్ పాలసీని రూపొందించాలని అన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఉన్నారు.

వరద బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

నవతెలంగాణ-బేల

మండలంలోని వరూర్(పి)గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబాలకు మండల కేంద్రంలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి దీనావస్థలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తాడిపత్రి, వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ సామ రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ గంగేశ్వర్ ఆదేశాల మేరకు మండలంలో భారీ వర్షాలకు ఇల్లును కోల్పోయి నిస్సాహయ స్థితిలో ఉన్న గిరిజన ఆదివాసీ గ్రామాల్లో తాడిపత్రిలు, వంట చేసే సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాందాస్ నాక్లే, బాపురావు హుల్కే, ఘనశ్యామ్, శంకర్ భోక్రే, చంద్రకాంత్, విపిన్ ఠాక్రే, అఖిల్, గోడే అవినాష్ పాల్గొన్నారు.

ఆలయాన్ని దర్శించుకున్న మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఆదిత్యనగర్‌లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక క్రతువులను భక్తి శ్రద్ధల నడుమ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని భావి తరాలకు తెలియచెప్పే విధంగా వేడుకలు నిర్వహించాలని అన్నారు. ఆంజనేయ స్వామి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అర్చకుల వేతనాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో అఖిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ - సిర్పూర్(టి)



సిర్పూర్ గ్రామం గోవింద్‌పూర్ కాలనీకి చెందిన చౌదరి నానాజీ(45) శనివారం రాత్రి నుండి కనిపించకుండా పోయినట్టు ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నానాజీ ప్రతి వారసంతలో కూరగాయలు అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చిన్నతనంలో ఎలుగుబంటి తలపై గాయం చేయడంతో అప్పుడప్పుడు మతిస్థిమితం కోల్పోతాడు. మద్యం కూడా తాగుతాడు. శనివారం రాత్రి వారసంత నుండి ఇంటికెళ్లి చిన్నగా గొడవపడ్డాడు. భోజనం చేసి రాత్రి తొమ్మిది గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆదివారం ఉదయం చుట్టు పక్కల ప్రదేశాలు, బంధువుల ఇండ్లలో వెతకినా ఆచూకీ తెలియరాలేదు. కొడుకు ప్రకాష్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిరి సోమవారం ఆసిఫాబాద్‌కు రాగా ఆయనకు ఆరె కులస్తులు వినతిపత్రం ఇచ్చారు. ఆరె కులస్తులను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. దీనికి ఆయన స్పందించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి ముందు చైర్మన్‌కు సిర్పూరు నియోజకవర్గ బీజేపీ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొంగ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్ తదితరులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ ఎల్ములె మల్లయ్య, నాయకులు చౌదరి నానయ్య చన్నపురి గణపతి, నాగపురె మోహన్, కుకుడె వెంకన్న, నొకండె బాలాజీ, సద్గరి పోశన్న, మల్లేష్, తుకారాం, నానాజీ పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమ్మె



నవతెలంగాణ-కాగజ్‌నగర్

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ కాగజ్‌నగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నుండి శాంతియుత సమ్మె ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జెఏసీ పిలుపు మేరకు ఈ శాంతియుత సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. తమ సిబ్బంది విధులు చేపడుతూనే ఈ సమ్మెలో పాల్గొంటారని వివరించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో జేఏసీ నిర్ణయం మేరకు ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు తోడ్పడాలి

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- జిల్లాస్థాయి నెట్ బాల్ సీనియర్ ఎంపిక పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లా కేంద్రాల్లోని ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ సీనియర్ మహిళ, పురుషుల ఎంపిక పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆదర్శ పాఠశాలల అడ్మిషన్లకు పోటీ ఎక్కువగా ఉందన్నారు. ఉపాధ్యాయులు కూడా దాన్ని కొనసాగించే విధంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లాస్థాయి నెట్ బాల్ అధ్యక్షుడు అలిబిన్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో నెట్ బాల్ అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలు కళాశాల నుండి మహిళలు, పురుషులు మొత్తం 60 మంది పాల్గొన్నారు. వీరిలో 12 మంది పురుషులను, 12 మంది మహిళలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఈ నెల 9 నుండి 11 వరకు నిర్మల్‌లోని జెవీఎస్ఆర్ పాఠశాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి నెట్‌బాల్ ఆడి పోటీలు ప్రారంభించారు. ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, నెట్ బాల్ కమిటీ జిల్లా సెక్రెటరీ తిరుపతి, హరీష్, ఏడుకొండలు, అర్చనకుమారి, రాకేష్, సారంగపాణి, ఎండి తాజ్, షాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

కార్మికులను మభ్యపెట్టే యత్నాలు విరమించుకోవాలి



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ లాభాల వాటా ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోలేటిలో జీఎం కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జీఎం రవిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి మాట్లాడుతూ మొదటి వేజ్ బోర్డు నుండి 10వ వేజ్ బోర్డు వరకు ఏరియర్స్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన తర్వాతనే కోలిండియా కార్మికులకు ఇచ్చారని తెలిపారు. కోలిండియా కార్మికులకు రెండు, మూడు వాయిదాల్లో ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని కానీ సింగరేణి కార్మికులకు ఒకేసారి ఇచ్చారన్నారు. సింగరేణి కార్మికులకు మాత్రం ఇచ్చే తేదీలను ప్రకటించకుండా రెండు వాయిదాల్లో ఇస్తామని ప్రకటించడం వెనుక ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న పోరాటాలను నీరుగార్చడానికి మేనేజ్‌మెంట్ ఆడుతున్న నాటకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ద్వారా ప్రకటన ఇప్పించి, ఎన్నికల్లో లబ్ధి చేకూర్చడానికే మేనేజ్‌మెంట్ ఏరియర్స్ వాయిదా వేసేది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ఏరియర్స్, లాభాల వాటా ఒకేసారి ఇవ్వాలని, వెంటనే యాజమాన్యం తేదీని ప్రకటించాలని, లేనిపక్షంలో కార్మికులు పోరాటాలు కొనసాగించి అవసరమైతే సమ్మెకు కూడా సిద్ధం కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు జూపాక రాజేష్, ఉయిక చంద్రశేఖర్, కె కిరణ్‌కుమార్, రాజయ్య, దేవరకొండ దివాకర్ (ఖైరిగూడ), ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శి ఎంబటి రామయ్య, నాయకులు అంజయ్య, ఆవుల మల్లేష్, కోదూరు రమేష్, రాంకిశన్, మోసం గోపాల్, పుట్ట శ్రీనివాస్, శంకర్, కాంట్రాక్టు కార్మిక వర్కింగ్ ప్రెసిడెంట్ రాయిల్ల నర్సయ్య, బ్రాంచ్ కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి సాగర్‌గౌడ్ పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ - కౌటాల

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని సోమవారం మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజన కార్మికురాలు శారద మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గతంలో పెంచిన వేతనాలను, నిధులను విడుదల చేసి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించగా ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచి, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయడంలేదని తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, మెనూను సవరించాలని పేర్కొన్నారు. కూరగాయల ధరలు అధికంగా పెరగడంతో ప్రభుత్వం చెల్లించే నిధుల వల్ల నష్టపోతున్నామన్నారు. బిల్లుల చెల్లింపు విషయంలో ప్రభుత్వం జాప్యం చేసినట్టయితే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో హంస, లక్ష్మి, సింధుబాయి, లానుబాయి, అమృత పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్


ఆసిఫాబాద్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రంలో రేషన్ కార్డు లేక అనేకమంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని, వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా కాలంగా నూతన రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న అనేకమంది పెళ్లిళ్ల చేసుకుని ప్రత్యేక కుటుంబాలుగా ఏర్పడ్డారని అన్నారు. దీంతో ఉమ్మడి కుటుంబం వరకూ మాత్రమే రేషన్ కార్డు ఉండి ప్రత్యేక కుటుంబాలకు రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం రాజ్‌కుమార్, టీకానంద్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

రెబ్బెన : కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డీవైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ రేషన్‌కార్డు లేని నిరుపేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని, 10 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని తెలిపారు. పిల్లల వయస్సు పెరుగుతున్నా ఇప్పటివరకు వారి పేర్లు రేషన్‌కార్డులో నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ మధ్య కాలంలో చాలామంది పెళ్లిళ్లు చేసుకొని కుటుంబాలను ఏర్పాటు చేసుకున్నారని, వారికి ప్రభుత్వం అందించే పథకాలన్నీ రేషన్‌కార్డుతో సంబంధం ఉన్నందున వెంటనే ప్రభుత్వం పట్టించుకొని రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలు రేషన్‌కార్డులు లేకపోవడంతో అందడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాపిడి శివ, ఉపాధ్యక్షుడు చల్లూరి వంశీ, నాయకులు హరీష్ పాల్గొన్నారు.


రెబ్బెన

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-చింతలమానేపల్లి

గడ్డిమందు తాగి చికిత్స పొందుతున్న బాబాసాగర్‌కు చెందిన మానేపెల్లి మంగయ్య(41) మృతి చెందాడు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..మద్యానికి బానిసై, అప్పుడప్పుడు మతిస్థిమితం కోల్పోతున్న మంగయ్య ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్సుకు ఫోన్ చేసి కాగజ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించేందుకు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుని భార్య హంస ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

రెబ్బెనలో 6న జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రైవేట్ కంపెనీ ఉద్యోగాలకు ఈ నెల 6న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎస్ఎన్ ల్యాబ్స్ ఫ్లిప్కార్ట్‌లలో ఉద్యోగ ఖాళీల కోసం ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎంఎస్ఎన్ ల్యాబ్స్‌లో 55శాతం మార్కులతో బైపీసీ లేదా ఎంపీసీ పూర్తి చేసి ఉండాలని, ఫ్లిప్కార్ట్‌లో డిగ్రీ పూర్తి చేసి ఉన్న నిరుద్యోగులు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన వారు జాబ్ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు అన్ని రకాల ధ్రువపత్రాలను తీసుకురావాలని పేర్కొన్నారు. జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తాండూర్

9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య తెలిపారు. పోలీస్ డివిజన్ పరిధిలోని బెల్లంపల్లి, మంచిర్యాల న్యాయ స్థానాల్లో ఈ నెల 9న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాజీ పడదగే క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూతగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాదాలు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులతో పాటు ఇతర రాజీపడదగే కేసులను కక్షిదారులు రాజీమార్గంలో సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు.

సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-కాగజ్‌నగర్


ఈ నెల 11 నుండి అంగన్‌వాడీలు చేపట్టనున్న సమ్మె నోటీసును సోమవారం తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి అందించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, పెన్షన్, ఈఎస్ఐతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలనే తదితర డిమాండ్లతో ఈ నెల 11 నుండి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు మాచర్ల వినోద, కార్యదర్శి వై అరుణ, టీచర్లు సుధ, అరుణ పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయం ముందు ఎండీఎం కార్మికుల ధర్నా

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా బాధ్యులు కృష్ణమాచారి మాట్లాడుతూ ఎండీఎం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ నెల 13న ఛలో హైద్రాబాద్ కార్యక్రమం చేపట్టి, అక్కడి విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మడావి గిరుజుబాయి, సాజీదాబేగం, పుష్ప, జమున, సంతరిబాయి, మడావి భారతి, తారాబాయి పాల్గొన్నారు.

రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి

- 2.05లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి
- సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్



నవతెలంగాణ - రెబ్బెన

మొదటి ఐదు నెలల కాలంలో ఐదు ఏరియాల పనితీరు చాలా బాగుందని, మిగిలిన ఏరియాలు కూడా పుంజుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్ శ్రీధర్ అన్నారు. సోమవారం అన్ని ఏరియాల జీఎంలతో సింగరేణి భవన్‌లో సమీక్షించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం బృహత్తర బాధ్యతగా భావించి వచ్చే మార్చి చివరి కల్లా 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని ఆదేశించారు. రానున్న ఏడు నెలల కాలంలో ప్రతి ఏరియా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలన్నారు. మొత్తం 12 ఏరియాల్లో కొత్తగూడెం, మణుగూరు, రామగుండం(1), రామగుండం(2), రామగుండం(3) ఏరియాల పనితీరు బాగుందని ప్రశంసించారు. ఇతర ఏరియాలు కూడా నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అన్ని ఏరియాల్లో పవర్ బర్డెన్‌కు సంబంధించిన కాంట్రాక్టర్లను ఖరారు చేయడం జరిగిందని, కాంట్రాక్టర్ల నుండి లక్ష్యాల మేర ఓబి తొలగింపుకు ఏరియాల్లో జనరల్ మేనేజర్‌లు మరింత శ్రద్ధ చూపాలన్నారు. సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2.05 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు రవాణా చేయాలని ఆదేశించారు. అలాగే 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల పవర్ బర్డెన్‌ను తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు నెల రోజుల్లో రూ.1726 కోట్లు వేజ్‌బోర్డు, ఏరియర్స్ వెంటనే లాభాల వాటా రూ.700 కోట్లు, దీపావళి బోనస్ మరో రూ.300 కోట్లు చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

కాపుగూడలో బాలింతకు కష్టాలు

- అతికష్టం మీద ఒర్రె దాటించిన గ్రామస్తులు
- సుఖవంతంగా ప్రసవించిన గర్భిణీ



నవతెలంగాణ - బెజ్జూర్

మండలంలోని బాపుగూడ గ్రామంలో దళిత మహిళ ఆయిల్ల సరిత పురిటినొప్పులతో ఆదివారం రాత్రి బాధపడింది. రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో బాపుగూడ ఒర్రె ఉప్పొంగి ప్రవహించింది. దీంతో గ్రామస్తులు అతి కష్టం మీద నిండు గర్భిణీని ఒర్రె దాటించారు. తీగల ఒర్రె వరకు అంబులెన్స్ రావడంతో అంబులెన్స్‌లో ఆమెను బెజ్జూర్ వైద్యశాలకు తరలించారు. దీంతో ఆమె వైద్యశాలలో సుఖవంతంగా ప్రసవించింది. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. బాపుగూడ ఒర్రె వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని పలుమార్లు గ్రామస్తులు అధికారులకు తెలిపినప్పటికీ ఎలాంటి స్పందనలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఒర్రె ఉధృతి ఎక్కువైతే ఆయిల్ల సరిత పరిస్థితి ఎలా ఉండేదని కుటుంబీకులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాపుగూడ ఒర్రెపై వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-నస్పూర్



ఆగస్టు నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సంబంధిత అంశాలపై ఉన్నతాధికారులతో మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆగస్ట్ మాసంలో సాధించిన ఉత్పత్తిపై సమీక్షించి సెప్టెంబర్ నెలలో సాధించాల్సిన ఉత్పత్తిపై సుదీర్ఘంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఆగస్టు నెలలో 79శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని, సెప్టెంబర్‌లో ప్రతి ఒక్క భూగర్భ, ఉపరితల గని తమ నెలవారి లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం రఘుకుమార్, ఇందారం ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి, ఎస్ఆర్పీ గ్రూప్ గనుల ఏజెంట్ గోపాల్‌సింగ్, ఆర్కే7, న్యూటెక్ గ్రూప్ ఏజెంట్ రాముడు, డీజీఎం ఐఈడి చిరంజీవులు, డీజీఎం సీహెచ్‌పీ డివి రావు, డీజీఎం ఏరియా స్టోర్స్ యాదయ్య, డీజీఎం సివిల్ ఆనంద్‌కుమార్, క్వాలిటీ మేనేజర్ కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీజీఎం (ప)రాజేశ్వరరావు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఎస్ఈ పర్చేజ్ చంద్రశేఖర్, అన్ని గనుల మేనేజర్లు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మంచిర్యాల
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని కొండపెల్లి గ్రామానికి చెందిన యువకుడు నగునూరి సతీష్ ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ సంజీవ్ ఆధ్వర్యంలో యువకుడిని గ్రామస్తులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో యువకులు సతీష్‌ను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగ కొలువులు సాధించడానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి రెండవ జోన్‌లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత భూమి పూజ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాయకుల రాకతో పట్టణమంతా గులాబీ మయమైంది. పట్టణంలోని ముఖ్య నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జీలు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.

సర్పంచులకు డైరీల పంపిణీ

పెంచికల్‌పేట్ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గంగాసింగ్ మండలంలోని సర్పంచ్‌లకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా డైరీలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దూగుంట రాజన్న, సర్పంచ్‌లు చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ సత్తన్న పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలకు ఎంపిక



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన దొంగ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఆరె రోజా రాణి క్రీడా పాఠశాల ఎంపిక పోటీల్లో రాణించి మంచిర్యాల జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైంది. ఎంపికైన విద్యార్థిని రోజా రాణి అదిలాబాద్ క్రీడా పాఠశాలలో సీటు పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వామన్ కుమార్ తెలిపారు. మారుమూల గిరిజన గ్రామమైన దొంగపల్లి పాఠశాల నుంచి ఎంపికకావడం పట్ల మండల విద్యాధికారి ఎస్.విజయకుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండు జనార్ధన్‌లు విద్యార్థినిని పాఠశాల హెచ్‌ఎంను ఈ సందర్భంగా అభినందించారు.

విద్యార్థికి సన్మానం

కాగజ్‌నగర్ రూరల్ : చింతగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని కొత్తూరి శ్రావణి గత నెలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి క్రీడా పాఠశాలలో సీటు సాధించగా సోమవారం పాఠశాలలో విద్యార్థినిని సన్మానించారు. సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపీటీసీ నికురే నాగేందర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సాంబశివ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, పుల్లూరి బాలక్రిష్ణ పాల్గొన్నారు.

10న బీసీల సింహగర్జన విజయవంతం చేయాలి

- సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 10న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ కోరారు. జిల్లా కేంద్రలో సింహగర్జన పోస్టర్లని బీసీ సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అసెంబ్లీలో సీట్లు కేటాయించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు బీసీలకు కేటాయించి ముఖ్యమంత్రి పదవిని బీసీలకు ఇవ్వాలన్నారు. బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా సింహ గర్జన నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోషే శంకర్, బీసీ రైతు సంఘం అధ్యక్షుడు మారుతి, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉంది

- కేంద్రమంత్రి మంత్రి హన్సరాజ్ గంగారాం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీసీల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి, ఎంబీసీ చైర్ పర్సన్ హన్సరాజ్ గంగారాం పునరుద్ఘాటించారు. సోమవారం రామగుండం ఎన్టీపీసీకి వెళ్లే గ్రామంలో జిల్లా కేంద్రం నుంచి వెళ్తుండగా ఉపాధ్యక్షుడు విశాల్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలో బీసీలకు సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూడా బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించనున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కల్పించని ప్రాధాన్యత బీసీలకు బీజేపీ ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు బీసీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ నియోజకవర్గ నాయకుడు హరీష్ బాబు, ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి అజ్మీరా ఆత్మారాం నాయక్, బీజేపీ నాయకులు కొంగ సత్యనారాయణ, నాయకులు జయరాజ్, సూర్యప్రకాష్, శ్రీధర్, సాయి, ప్రవీణ్, దీపక్, నవీన్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ఆసిఫాబాద్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2 నుంచి కార్మికులు సమ్మె చేస్తుండగా మూడో రోజు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగితే 50 లక్షల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలన్నారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, జిల్లాలోని వివిధ మండలాల కార్మికులు మాచర్ల బుడ్డయ్య, శ్రీకాంత్, సురేష్, బాలేష్, రవీందర్, మధుకర్, రాజు పాల్గొన్నారు.

11వ వేజ్ బోర్డ్ ఏరియర్స్ ఒకే దఫా చెల్లించాలి



నవతెలంగాణ-నస్పూర్

11వ వేజ్ బోర్డ్ ఏరియర్స్ డబ్బులు మొత్తాన్ని ఒకే దఫా చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆర్కే-7 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి చరిత్రలో మొదటి పేజి బోర్డు నుంచి పదవ వేజ్ బోర్డు వరకు ఏరియర్స్ డబ్బుల మొత్తాన్ని కార్మికులకు ఇచ్చిన తర్వాతనే కోల్ ఇండియాలో కార్మికులకు ఇచ్చేవారని, కానీ నేడు కోల్ ఇండియాలో 11వ వేతన ఏరియర్స్‌ను మొట్టమొదటిసారిగా సింగరేణి యాజమాన్యం కంటే ముందే చెల్లించారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు మాత్రం ఏరియర్స్ చెల్లించి తేదీని ప్రకటించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందన్నారు. కార్మికులకు రావాల్సిన ఎరియర్స్, లాభాల్లో వాటా 35శాతం కలిపి చెల్లించడం ద్వారా కార్మికులకు ఆ మొత్తం వారికి ఉపయోగపడే అవకాశం ఉందని అన్నారు ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆర్థికంగా దోపిడీ చేస్తుందన్నారు. లాభాల్లో ఉన్న సంస్థ నేడు ఎరియర్స్ డబ్బులు చెల్లించడానికి బ్యాంకుల చుట్టూ తిరుగుతుందని, దానికి కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వమేనని ఆరోపించారు. సింగరేణి కార్మికులు కష్టపడి సంస్థను లాభాల్లోకి తీసుకొస్తే ఆ లాభాలను రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా వాడుకుంటుందని దుయ్యాబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు రూ.29 వేల కోట్ల అప్పు చెల్లించాల్సి ఉందని, వాటిని చెల్లిస్తే ఏరియల్స్ డబ్బులు, లాభాల వాటా చెల్లించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో ఉండి బీఐఎఫ్ఆర్‌కు కురుకుపోయినప్పుడు కూడా కోల్ ఇండియా కంటే ముందే కార్మికులకు ఎరియర్స్ డబ్బులు చెల్లించిన చరిత్ర సింగరేణికి ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, మైనింగ్ స్టాఫ్ నాయకులు రాజేందర్, ఉపాధ్యక్షులు సదానందం, సహాయ కార్యదర్శి ప్రతాప్, నాయకులు అనిల్, తిరుపతి, షిఫ్ట్ కార్యదర్శి చిలుక రమేష్, ఆడే మధుకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జన్నారం

అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ, సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ వనజారెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు తోకల సరస్వతి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని కోరారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించి, ఉద్యోగ విరమణ కాలం 60 ఏండుగా నిర్ణయించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించి, నిబంధనల ప్రకారం ఎస్ఎస్‌సీ అర్హత ఉన్న హెల్పర్లకు పదోన్నతి ఇవ్వాలన్నారు. బీఎల్ఓ డ్యూటీలు రద్దు చెయాలని, ఐసీడీఎస్‌కు సంబంధం లేని పనులను అప్పగించవద్దన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించాలన్నారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని కోరారు. పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని, 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1,500లు, హెల్పర్లకు రూ.750లు, మినీ వర్కర్లకు రూ.1,250లు రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్‌తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌ఛార్జి అలవెన్సు బకాయిలు మొత్తం చెల్లించాలన్నారు. దీనికి సరిపడా బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 నుంచి రూ. రూ.5కు, గర్భిణీ, బాలింతలకు రూ.2.40 నుండి రూ.10కి పెంచాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, కృప, విజయా సుచిత్ర నశ్రిమ, టౌట్ లక్ష్మి తదితర అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నరు.

హాస్టల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న గిరిజన హాస్టల్ వర్కర్లకు గత తొమ్మిది నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించట్లేదని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎస్టీ గిరిజన హాస్టల్ వర్కర్లకు వేతనాలు రాకపోవడంతో వర్కర్ల పరిస్థితి చాలా దయానియంగా మారిందని, ఇంటికి అద్దెలు, కిరాణం, రోజువారి ఖర్చులకు ఇబ్బందిగా మారిందన్నారు. సెప్టెంబర్ 6వ తేదీలోపు వేతనాలు చెల్లించకపోతే 7వ తేదీ నుంచి పూర్తిగా పనులు బంద్ పెట్టి సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చందు, లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు భాగ్య, వెంకటేష్, భీమయ్య, సభ్యులు లక్ష్మీ, ముత్తక్క పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని విధుల్లోంచి తొలగించాలి

హాజీపూర్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక వ్యక్తి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా, రేషన్ డీలర్‌గాను రెండు పనులు చేస్తున్నాడని అతన్ని వెంటనే విధుల్లోంచి తొలగించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ రెండు పనులు ఒకే వ్యక్తి చేయడం వలన ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతకు నష్టం జరుగుతుందని, కలెక్టర్ స్పందించి దీనిపైన విచారణ చేసి ఏదైనా ఒక పని నుంచి అతన్ని తొలగించి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు.

కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు అన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు సీటిమల భరత్ కుమార్ అన్నారు. సోమవారం మండల అంబేద్కర్ సంఘం, ఆధ్వర్యంలో తహసీల్దార్ వనజారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి ఆనుకొని, ప్రభుత్వ స్థలములో మూత్రశాలలు నిర్మించారని వెంటనే ఆ ప్రభుత్వ స్థలంలో ఉన్న మూత్రశాలలను తొలగించాలన్నారు. అక్క పెల్లి గుడా, రాంనగర్ మీదుగా ఎంపీడీఓ కార్యాలయం వెనుక ఉన్న మసీదు వరకు రోడ్డు నిర్మించాలన్నారు. అంబేద్కర్ భవనానికి, రాంనగర్ అక్కపెల్లి గుడాకు వెళ్లకుండా, రోడ్డుపై అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో వాటిని తహసీల్దార్ వనజా రెడ్డి తొలగించడాన్ని అభినందిస్తున్నామన్నారు. తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజల రవాణా సౌర్యార్థం రోడ్లు ఉండాలి కానీ , ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడం తగదన్నారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ వనజారెడ్డి కబ్జాకు గురైన భూములను గుర్తించి ప్రత్యేక కమిటీ వేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి ఇంద్రయ్య, ముక్కాల ప్రభాకర్ కండ్ల శ్రావణ్, దాముఖ కరుణాకర్, దూమల్ల రమేష్, మామిడి విజయ్, పాత బాలరాజు ఉపసర్పంచ్ జంగం రవి, అక్క వత్తుల దేవయ్య ,రెడ్డి, మాణిక్యం అమృత రావు ప్రశాంత్ ప్రవీణ్, స్వామి, మంద రాజేష్ పాల్గొన్నారు.

పాము కాటుతో బాలుడు మృతి

దహెగాం : పాము కాటుతో బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పీకలగుండం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో బాలుడు కొడిపె మనోజ్‌కుమార్(16) నేలపై పడుకొని ఉన్న సమయంలో పాము కాటు వేసింది. దీంతో కాటు వేసిన వెంటనే ఏదో కుట్టిందని కుటుంబసభ్యులకు తెలపగా పురుగు కుట్టి ఉంటుందని భావించిన కుటుంబీకులు ఉదయం వరకు వేచిచూసి ఉదయం తొమ్మిది గంటలకు దహెగాం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని రాగా అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి తండ్రి భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు ఎస్సై సనత్‌కుమార్ పేర్కొన్నారు.

షెడ్డు, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్



నవతెలంగాణ-సిఫాబాద్

జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కోసం షెడ్డు ప్రహరి గోడ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ కోరారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కును ఆ సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మిక రంగంలో పని చేస్తూ ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. సంఘం తరఫున సమావేశాలు నిర్వహించుకోవడానికి జిల్లా కేంద్రంలో సరైన భవనం లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి షెడ్డు ప్రహరి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దూడల అశోక్, జిల్లా కోశాధికారి కవల్కర్ ఆనందం రావు, మండల అధ్యక్షుడు కొరారి కమలాకర్, మండల ఉపాధ్యక్షుడు పోల్కార్ రాంచందర్, మండల కార్యదర్శి ధర్మాజి రవి, మండల కోశాధికారి పులగం సాలయ్య, సహాయ కార్యదర్శి పిడుగు తిరుపతి, మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ, నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణాల నాణ్యతను పరిశీలించాలి



నవతెలంగాణ-తాండూర్

మండలంలో నిర్మిస్తున్న పంచాయతీ భవనాల నాణ్యతను సర్పంచులు కార్యదర్శిలు పరిశీలించాలని ఎంపీఓ సత్యనారాయణ కోరారు. ఆయన సోమవారం మండలంలోని గోపాల్‌నగర్ గ్రామపంచాయతీని సందర్శించి కార్యదర్శి వసంతకు తగు సూచనలు చేశారు. అనంతరం డంపింగ్ యార్డ్ పరిశీలించారు. చెత్త సేకరణ ప్రతిరోజు చేయించి డంపింగ్ యార్డ్‌కు తరలించి వర్మి కంపోస్టు తయారు చేయించాలని తెలిపారు. నెల ఆఖరు నాటికి ఇంటి పన్ను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనమే ధ్యేయంగా పంచాయితీలు ముందుకూ సాగాలని సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఇట్టి కార్యక్రమములో గోపాల్‌నగర్ సర్పంచ్ బక్కమ్మ పాల్గొన్నారు.

స్వర్ణకార వృత్తిదారులకు ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కార్పొరేట్ దుకాణాల రాకతో చితికిపోయిన స్వర్ణకార వృత్తిదారులకు ఉపాధి కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ శ్రీరాములు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారులకు సంబంధించి ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్న 5 మెన్ కమిటీ రిపోర్టు యథాతథంగా అమలు చేయాలన్నారు. తమిళనాడులో మాదిరిగా రాష్ట్రంలో కూడా స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జీఓ నెంబర్ 272 పకడ్బందీగా అమలు చేస్తూ వివాహానికి సంబంధించి పుస్తెలు, మట్టెలు, ప్రధానపు ఉంగరం, లక్ష్మీ రూపులు లాంటి నాలుగు పనులు స్వర్ణకారాలు చేసే విధంగా జువెలరీ షాప్‌లలో వీటిని అమ్మకుండా నిబంధనలు విధించాలన్నారు. కార్పొరేట్ దుకాణాలతో స్వర్ణకారుల బతుకులు ఛిద్రమవుతున్నాయని వృత్తినే నమ్ముకున్న స్వర్ణకారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి వరప్రసాద్, కోశాధికారి మహేష్, నాయకులు పురుషోత్తం, శ్రీనివాస్, గంగాధర్, కిష్టయ్య, రమేష్ పాల్గొన్నారు.

మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో ఆరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంఘంతో పాటు మాలి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా నుంచి వెళ్తున్న జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాలి కులస్తులు ఎస్టీ జాబితాలో ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఆరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మాలి సంఘం జిల్లా అధ్యక్షులు నాగోషే మారుతీ, బీసీ తెలి సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతీ, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, నాయకులు ఆడే బాబురావు, సోమేశ్వర్ పాల్గొన్నారు.

12న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తలమడుగు



ఈనెల 12న ఇచ్చోడ గంగారెడ్డి గార్డెన్‌లో జరగబోయే తెలంగాణ ఉద్యమకారులు ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దుర్గం రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొట్లాడి పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కేవలం కేసీఆర్ కుటుంబమే పాలించి, అభివృద్ధి పరచుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది యువకులు తమ ప్రాణాలను సైతం అర్పించి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు భరత్ వాగ్మారే, గద్దల శంకర్, ఆశన్న, పద్మాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుయోగ్యత పురస్కారం అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ మానేరు విద్యాసంస్థలు కరీంనగర్ ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 40వ వార్షికోత్సవం వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ ఫిల్మ్ భవన్‌లో జాతీయ గురు పూజోత్సవ్ కార్యక్రమంలో భాగంగా అదిలాబాద్ జిల్లా బాలకేంద్రం సూపరింటెండెంట్ కూచిపూడి నృత్య గురువు మిట్టు రవి కరీంనగర్ ఆర్డీఓకే మహేశ్వర్ సంస్థ అధ్యక్షులు కృపానందం, కే.అనంతరెడ్డి, వి. ద్రోణాచారి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, సాంస్కృతిక గురుయోగ్యత పురస్కారం అందజేశారు. బలగం సినిమా, బుడగ జంగాల కళాకారులు, గాయకులు మొగలయ్య దంపతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ - భీమిని

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రూ.26వేల వేతనాన్ని చెల్లించాలని సిఐటీయు ఆధ్వర్యంలో తహసీల్దార్ బికర్ణదాసుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటీయు నాయకులు రాజారాం మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న అన్ని సౌకర్యాలను అంగన్వాడీ టీచర్లకు కల్పించాలని, ఉద్యోగ విరమణ వయసు 60 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఉద్యోగ విరమణ తరువాత పెన్షన్ చెల్లించాలని, 2018లో పెంచిన వేతనాలను ఏరియల్స్ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహేశ్వరి, సులోచన, జమాల్బీ, లక్ష్మి పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంల సమ్మె తాత్కాలికంగా విరమణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వం చర్చలకు పిలిచి సానుకూలంగా స్పందించడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు రెండో ఏఎన్‌ఎంలు ప్రకటించారు. ఎటువంటి రాత పరీక్షలు లేకుండా తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గత 21 రోజులుగా కలెక్టరేట్ ఎదుట సమ్మె చేపడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో రోజుకోరీతిలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చారు. ఎంపీహెచ్‌ఏ (ఎఫ్) పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. 1520 పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహించి సెలక్ట్ చేయడం సరికాదని, దీంతో కాంట్రాక్టు ఉద్యోగులమైన తాము కూడా పరీక్ష రాయాల్సి వస్తోందని తెలిపారు. మెరిట్ వస్తేనే సెలక్ట్ అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. సర్వీసుకు 20 మార్కులు వెయిటేజి ఇచ్చినా ప్రయోజనం ఉండదన్నారు. ఇప్పటికైనా స్పందించి తమను రెగ్యులర్ చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తామని స్పష్టం చేశారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్‌కు విరమణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : బేషరతుగా తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్‌తో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రెండవ ఏఎన్‌ఎంలు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరిన సందర్భంగా ప్రభుత్వ నుంచి సానుకూల సంకేతాలు రావడంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ రెండో ఏఎన్‌ఎంలు గత 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని ఆరోగ్య వైద్య శాఖ ద్వారా ఏఎన్‌ఎంల సమస్యలపై ప్రత్యేక కమిటీ వేస్తున్నట్లు సంకేతాలు వచ్చాయని దానితో సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తే మరోసారి సమ్మెకు దిగనున్నట్లు హెచ్చరించారు. రెండవ ఏఎన్‌ఎంలను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్, ఏఎన్‌ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు వసంత, జిల్లా అధ్యక్షురాలు సంతోషి, ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, ఉపాధ్యక్షులు రజిని, భాగ్య, ప్రచార కార్యదర్శులు భూదేవి, ప్రమీల కోశాధికారి సునీత, నాయకులు తిరుమల, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

జాన్సన్ నాయక్‌కి తీర్థ ప్రసాదాలు అందజేసిన ధరణి రాజేష్

నవతెలంగాణ-ఉట్నూర్

యాదరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం తీర్థ ప్రసాదాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్‌కు అందజేశారు. సోమవారం ఖానాపూర్‌లో జాన్సన్ నాయక్ స్వగృహంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జాన్సన్ నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అనుబంధ పార్టీలతో సమావేశాలు నిర్వహించి, సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ నాయకులు ఉన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె కొనసాగింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె సోమవారం ఐదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి నేటికీ దశాబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగిని కూడా పర్మనెంట్ చేయలేదని అన్నారు. రాష్ట్రంలో సుమారు 16,000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాల నుంచి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిపెల్లి మధుకర్, నాయకులు సధాలక్ష్మి, సదానందం, సాయి, వెంకటేశ్, శ్రీలక్ష్మి, రాణి, గంగుబాయి, లక్ష్మీ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

- కలెక్టరేట్‌లో జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు
- సయ్యద్ షాహజాది సమీక్ష



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మైనార్టీల సంక్షేమానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహజాది అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతన 15 సూత్రాల కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించాలని తెలిపారు. జిల్లాలో మైనారిటీల సంక్షేమానికి నూతన 15 సూత్రాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఇందులో మహిళా శిశు సంక్షేమం, పాఠశాల విద్యా, ఉర్దూ బోధన, మదర్సా విద్యా, ఉపకార వేతనాలు, విద్యా మౌలిక సదుపాయాల కల్పన, స్వయం ఉపాధి, సాంకేతిక శిక్షణ, రుణ సహాయం, నియామకాలు, గ్రామీణ గృహ నిర్మాణం, మైనార్టీ వాడల అభివృద్ధి, మత పరమైన ఘర్షణల నియంత్రణ, నేరాల విచారణ, బాధితులకు పునరావాసం వంటి అంశాల అమలుపై శాఖల వారీగా చర్చించి దిశానిర్దేశం చేశారు. అనంతరం బాల్య జీవితం, ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు.

పథకాలు మైనార్టీ లబ్దిదారులకు వందశాతం అందేలా చర్యలు

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులైన మైనార్టీ లబ్దిదారులకు వందశాతం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో నూతన 15 సూత్రాల కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశ్రమల స్థాపన, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాల అమలుపై మైనార్టీలకు అవగాహనా కల్పిస్తామని తెలిపారు. అనంతరం పలువురు మైనార్టీల దరఖాస్తులను స్వీకరించి, పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను పెండింగ్‌లో పెట్టొద్దు



నవతెలంగాణ-ఉట్నూర్

సమస్యల పరిష్కారానికి ఐటీడీఏకి వచ్చి అధికారులకు అందించే అర్జీలను పెండింగ్‌లో పెట్టద్దని ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గిరి దర్బార్‌లో పీఓ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. గిరిజనుల సాదక బాధలు పీఓ ఓపిగగా విన్నారు. ఆదిలాబాద్ మండలం యాపల్‌గూడ గ్రామానికి చెందిన గంగన్న తనకు అటవీ హక్కు పత్రం మంజూరు చేయాలని, ఇంద్రవెల్లి మండలం గిన్నెదరి గ్రామానికి చెందిన రాథోడ్ ఆశ ఆశ్రమ పాఠశాలలో సిఆర్‌టి ఉద్యోగం ఇప్పించాలని, జైనూర్ మండలం జామని గ్రామానికి చెందిన వినోద్ స్వయం ఉపాధికి రుణం మంజూరు చేయాలని, ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సచిన్ పిండి గిర్నీకి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు అందజేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని పీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ దిలీప్ కుమార్, ఏపీఓ జనరల్ కనక భీంరావు, ఏజెన్సీ వైద్యాధికారి కుమ్ర బాలు, ఏఓ రాంబాబు, పీవీటిజి ఏపీఓ ఆత్రం భాస్కర్, ఐటీడీఏ అధికారులు ఉన్నారు.

స్వర్ణకారులు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమ సమస్యలు పరిష్కరించాలని, స్వర్ణకారులు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణ స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. సోమవారం తమ షాపులను బంద్ చేసి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివచ్చి ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అంతకుముందు ఎన్టీఆర్ చౌక్‌లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. పెండింగ్‌లో ఉన్న ఫైవ్‌మెన్ కమిటీ రిపోర్టును యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీద స్వర్ణకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. జీఓ నెంబర్ 272లోని లోపాలను సవరించి వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. 50 సంవత్సరాలు పైబడినవారికి ఐదు వేల పింఛన్ ఇవ్వాలని అన్నారు. స్వర్ణకార వృత్తి చేస్తూ అకాలమరణం చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. తక్షణమే ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కార్పొరేటీకరణ ప్రవేశంతో తమ ఉపాధికి విఘాతం కలుగుతోందని, దీనినే నమ్ముకుని జీవనం సాగించే స్వర్ణకారుల కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ప్రత్యేక జీవో తీసుకురావాలని, చేతివృత్తులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

డిమాండ్లను పరిష్కరించాలి..

తమ డిమాండ్ల సాధనకోసం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో అదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఒక్కరోజు సత్యాగ్రహ దీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తిని నమ్ముకుని ఉపాది కోల్పోయిన స్వర్ణకారుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సీఎం గతంలో ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకార వెల్ఫేర్ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

బీజేపీ మద్దతు...

తెలంగాణ ఏర్పాటుకు ఆనాడు చేపట్టిన ఉద్యమంలో స్వర్ణకారులు మద్దతు తెలిపిన విషయం ఈ రాష్ట్రప్రభుత్వానికి తెలీదా అని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు బీజేపీ నాయకులు తమ మద్దతు ప్రకటించారు. స్వర్ణవృత్తి చేస్తూ అకాలమరణం పొందిన వారికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి అన్ని చర్యలు

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- అడ ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆర్థికంగా వారిని ఉన్నత స్థితికి చేర్చడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సోమవారం కుమురంభీం అడ ప్రాజెక్టులో జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, ఎంపీపీ మల్లికార్జున్‌తో కలిసి చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో మత్స్యకారుల జీవితాల్లో సీఎం కేసీఆర్ కొత్త వెలుగులు నింపారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే తెలంగాణలో నీలి విప్లవానికి శ్రీకారం చుట్టినట్లు అయిందని, గుక్కెడు మంచి నీళ్ళ కోసం గోస పడ్డ ప్రాంతం ఇప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుందన్నారు. మత్స్య సంపద కళ్ళ ముందు కనబడుతుందని, మత్స్య సంపద పెరగడంతో మత్స్య కారులకు ఆదాయంతో పాటు ప్రజలకు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. చేపలంటే కోస్తా ప్రాంతం దిగుమతి చేసుకుంటారనే భావన ఉండేదని ప్రస్తుతం చేపలను ఉత్తర భారతంతో పాటు విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో పెరిగే తెలంగాణ చేపలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. అనంతరం జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 266 చిన్న చెరువులు, 14 పెద్ద చెరువులతో పాటు ఆడ ప్రాజెక్టు కలిపి మొత్తం 4 ప్రాజెక్టుల్లో ఒక కోటి 45 లక్షల వివిధ పరిమాణాల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు వీటిద్వారా సంపాదన పునరుత్పత్తి చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. చేప పిల్లల విడుదలలో భాగంగా శుక్రవారం 87 వేల చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపీటీసీ మల్లేష్, జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు భాను ప్రకాష్, వైస్ ఎంపీపీ సుంకర మంగా పెంటయ్య, సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-కుభీర్

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఎల్‌బీఎం పూర్వ విద్యార్థికి యజమాన్యం విద్యార్థికి శాలువా కప్పి సన్మానించారు. సోమవారం మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన సునుగురు పోశెట్టి చంద్రబాగ దంపతులకు ముగ్గురు సంతానం ఇందులో రెండో కుమారుడైన సునుగురు యోగేష్‌కు ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. పార్డి(బి) ఎల్‌బీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి అయిన యోగేష్‌కు, వారి తల్లిదండ్రులు సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ సునుగురు యోగేష్ మొదటి తరగతి నుంచి 8వ తరగతి వరకు పార్డి(బి) ఎల్‌బీఎం పాఠశాలలో చదువుకొని అక్కడి నుంచి కుంటాల ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి అక్కడి నుంచి ఉన్నత చదువులకు హైదరాబాద్‌లో చదివాడు. అనంతరం ఇంటి వద్దనే ఉండి నీట్‌కు ప్రిపేర్ అయ్యాడు. ఎలాంటి కోచింగ్‌కు వెళ్లకుండా ఇంటి వద్దనే చదువుకొని ఎంబీబీఎస్‌లో స్థానం దక్కడం చాలా అరుదని అన్నారు. దీంతో పాఠశాల యజమాన్యంతో పాటు గ్రామస్తులు, పాఠశాల అధ్యాపక బృందం యోగేష్‌ను అభినందించారు. దీంతో యువకులు యోగేష్‌ను ఆదర్శంగా తీసుకొని గ్రామంలో మరిన్ని ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు వెంకటేష్, మీరా, చిరంజీవి, భోజన్న, మధు, పోశెట్టి ఉన్నారు.

జై ఆదివాసీ యువశక్తి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం జై ఆదివాసీ యువశక్తి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి వసతి గృహం ఆవరణలో రాష్ట్ర కోకన్వీనర్ మిశ్రమ ఆనంద్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. కాగా జిల్లా అధ్యక్షునిగా బీపీన్ కుమార్ ఉపాధ్యక్షుడిగా వడ్డీ ప్రశాంత్ కుమార్, తోట శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా మెస్రం ప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా నవీన్ కుమార్, సభ్యులను ఎన్నుకున్నారు.

'సమస్య పరిష్కరించకుంటే అధికారులను నిర్బంధిస్తాం'



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు జమకావడంలేదంటూ భీంపూర్ మండలం అర్లి(టి) గ్రామ రైతులు ఆందోళనకు దిగారు. సోమవారం గ్రామ రైతులు తరలివచ్చి కలెక్టరేట్ ఎదుట దాదాపు 50 మంది నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం యేడాదికి రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తోందని అన్నారు. నాలుగు నెలలకు రెండు వేల చొప్పున వీటిని ఖాతాల్లో వేస్తోందన్నారు. కానీ ఈ యేడాది కొంతమంది రైతులకే డబ్బులు ఖాతాల్లో జమ అయ్యాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది రైతులకు ఈ డబ్బులు పడలేదన్నారు. ఈ విషయంలో కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో గ్రామంలో అధికారులను నిర్బంధిస్తామని అన్నారు.

వృత్తి శిక్షణ పొందిన మహిళలకు నేడు రాత పరీక్షలు

నవతెలంగాణ - రెబ్బెన

2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ కోర్సులో శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవిప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్‌లో శిక్షణ పొందిన సుమారు 140 మంది మహిళలు, యువతులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మాదారంలోని కమ్యూనిటీ హాలులో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

చలో ఆసిఫాబాద్‌కు స్వర్ణకారులు

నవతెలంగాణ - బెజ్జూర్

తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముందు స్వర్ణకారుల సమస్యలపై నిరాహార దీక్ష కార్యక్రమానికి స్వర్ణకారులు సోమవారం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో బెజ్జూర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఏలేశ్వరం పురుషోత్తమాచారి, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు ఏలేశ్వరం శ్రీనివాసచారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చాకటి బ్రహ్మయ్యచారి, సుంకరి రమేష్, సతీష్, సంతోష్ పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ వాహనాలకు మంగళవారం కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారి బి జ్యోతికిరణ్ సమక్షంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ వేలం పాటలో ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని, పూర్తి వివరాలకు కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ముథోల్

ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మండలంలోని మచ్కల్ గ్రామానికి చెందిన గంగులవార్ పద్మకు రూ. 90వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని తెలిపారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రామ్‌రెడ్డి, ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, సర్పంచ్ అశ్విని మైసాజి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, నాయకులు కేర్బ పాల్గొన్నారు.

కబ్జాకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం

నవతెలంగాణ-ఆదిలాబాద్

పట్టణంలో కబ్జాకు గురైన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రీసర్వే నిర్వహించి తిరిగి స్వాధీనం చేసుకుంటామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో జైనథ్ మండలం ఆకూర్ల గ్రామస్తులతో పాటు పట్టణంలోని పిట్టలవాడ, మహాలక్ష్మీవాడ, చిలుకూరి లక్ష్మీనగర్, తాటిగూడ కాలనీవాసులు సోమవారం ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కేఎస్ఆర్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్నను చిత్తుచిత్తుగా ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులందరూ పనిచేయాలని అన్నారు. అప్పుడే ఆదిలాబాద్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా.

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని ఖోడద్ గ్రామంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డితో కలిసి సోమవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించాలని కోరారు. గ్రామస్తులతో కలిసి ఆలయాల్లో పూజలు చేశారు. భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, స్వామి, కృష్ణ, పీఏసీఎస్ చైర్మెన్ ధనుంజయ్, తులసిరాం, పీఏసీఎస్ తాంసి మాజీ చైర్మెన్ కృష్ణారెడ్డి, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.